www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం బుధవారం 01.01.2025 పేజీలు 05






పత్రికలు పార్టీలకు
పుత్రికలైన రోజులివి..
పేజీలు పేజీలు చదివినా
నిజాల జాడ కరువే..
అందుకే..
సత్యాన్ని - సవివరంగా ..
సంపూర్ణంగా..
సావధానంగా..
మీ అరచేతిలో
అక్షర వెలుగులు నింపేందుకు
**కలంజ్యోతి** లా వస్తున్నా..

## ఆదరించండి..
## ఆశీర్వదించండి

**రమేష్ పెండ్యాల**
ఎడిటర్, కలంజ్యోతి
9494 009 003



www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం బుధవారం 01.01.2025

- వేద వ్యాసుడు నిర్మించినట్లుగా చెబుతున్న చరిత్ర
- గోదావరి నది ఒడ్డున ఆధ్యాత్మిక క్షేత్రం
- చిన్నారుల అక్షరాభ్యాసానికి ప్రతీతి
- జిల్లా కేంద్రం నుంచి 70 కిలోమీటర్లు
- హైదరాబాద్ నుంచి 205 కిలోమీటర్ల దూరంలో ఆలయం
- ఇప్పటికీ చెక్కు చెదరని పురాతన ఇసుక విగ్రహాలు
- ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు
- రోడ్డు, రైలు మార్గం ద్వారా ఆలయ దర్శనం



## చదువుల తల్లి నిలయంగా
# బాసర పుణ్యక్షేత్రం

దేశంలోనే రెండో సరస్వతీ దేవి ఆలయంగా బాసర పుణ్యక్షేత్రం వెలుగొందుతున్నది. గోదావరి నది ఒడ్డున ఆధ్యాత్మిక వాతావరణంలో కొలువుదీరిన ఈ క్షేత్రంలో అమ్మవారు నిత్యం పూజలందుకుంటారు. పురాణాల ప్రకారం వేదవ్యాస మహర్షి తపస్సు చేస్తే జగన్మాత దర్శనమిచ్చి ముగ్గురమ్మలకు ఆలయాన్ని నిర్మించమని ఆదేశించింది. వేదవ్యాసుడు నదిలోంచి మూడు గుప్పెళ్ల ఇసుక తీసుకువచ్చి సరస్వతి, లక్ష్మి, మహాకాళి దేవత మూర్తులను ప్రతిష్ఠించాడు. చాళక్యరాజులు ఇక్కడ ఆలయాన్ని నిర్మించారు. సరస్వతీ ఆలయంలో చిన్నారులకు అక్ష రాభ్యాసం చేయించడానికి ప్రజలు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. జిల్లా కేంద్రం నుంచి 70 కిలోమీటర్లు దూరంలో హైదరాబాద్ నుంచి 205 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి నిత్యం మహారాష్ట్ర, నిజామాబాద్, నాందేడ్, ధర్మాబాద్ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు.

- కలంజ్యోతి, నిర్మల్

3 లో



# చదువుల తల్లి నిలయంగా బాసర పుణ్యక్షేత్రం



**కలంజ్యోతి, నిర్మల్ :** వేదవ్యాసుడు గోదావరినది నుంచి మూడు గుప్పెళ్లతో ఇసుకను తెచ్చి మూడు విగ్రహాలను తయారు చేశాడు. ఇక అప్పటి నుంచి వ్యాసపురి, వాసర, అటుపై బాసరగా మార్పు చెందింది. ఇక్కడ వ్యాస నిర్మితమైన ఇసుక విగ్రహాలకు పసుపు పూసి అలంకరించి పూజలు చేస్తారు. ఇసుకతో ఏర్పాటు చేసిన విగ్రహాలు ఇప్పటికీ చెక్కు చెదరకపోవడం విశేషం. ఇక విగ్రహాలపై ఉన్న పసుపును భక్తులకు ప్రసాదంగా అందజేస్తారు. ఈ ప్రసాదం వల్ల విజ్ఞానం లభిస్తుందని భక్తుల విశ్వాసం. దీన్ని బండారా అంటారు.

**గుండు లోప సీతమ్మవారి నగలు..**

వాల్మీకి మహర్షి ఇక్కడ రామాయణం రాయడానికి ముందు సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి రామాయణం రాశాడని మరో ప్రతీతి. ఈ గుడికి సమీపంలో వాల్మీకి మహర్షి సమాధి, పాలరాతి శిల్పాలు ఉన్నాయి. ఈ గుహకు దగ్గరగా ఒక గుహ ఉంది. ఈ గుహపై మాలుకుడు అనే మహర్షి తపస్సు చేసినట్లు చెబుతారు. ఇక్కడ ఉన్న ఒక పెద్ద రాతిగుండును తడితే మరోవైపు ఒక్కో శబ్దం వస్తుంది. ఈ రాతి గుండు లోపల సీతమ్మవారి నగలు ఉన్నట్లు స్థానికులు చెబుతుంటారు.

**ప్రశాంతమైన పరిసరాలు..**

దేవాలయాన్ని చాళక్యుల కాలంలో నిర్మించినట్లు ఆధారాలున్నాయి. మందిరంలో శిల్ప సంపద లేకపోయినా పరిసరాలు ప్రశాంతంగా ఉంటాయి. ప్రధాన దేవాలయానికి తూర్పు భాగంలో దత్తమందిరం. దత్త పాదుకలు చూడొచ్చు. దీనికి దగ్గర్లోనే మహాకాళి దేవాలయం, ఇక్కడే వ్యాసమందిరంలో వ్యాసభగవానుడి విగ్రహం, వ్యాస లింగాన్నీ చూడొచ్చు. మాఘశుద్ధ పంచమినాడు సరస్వతీ దేవి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. వసంత పంచమి ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. నిజామాబాద్, భైంసా నుంచి నిత్యం పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి.




# పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. జీడిమెట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఆలయ నూతన కమిటీ సభ్యులు, పెద్దమ్మ గుడి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల కాలంలో దేవాలయాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించడంతోపాటు కుత్బుల్లాపూర్ లోని పలు దేవాలయాలలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న పురోహితులకు దేవాలయాల అభివృద్ధికి ధూప, దీప నైవేద్యాల కార్యక్రమం ద్వారా నెల, నెల ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దమ్మ గుడి దేవాలయ నూతన కమిటీ సభ్యులు తలారి రాజు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, దొంతి మహేష్, కొరివి సత్యనారాయణ, సందబోయిన వెంకటేష్, పిట్ల శంకర్, కొరివి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా




నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేశ్ మీనాను నియమిస్తూ పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మల్ ఏఎస్పీగా పని చేస్తున్న గంగారెడ్డిని డీజీపీ కార్యాలయంలో చేరాల్సిందిగా ఉత్తర్వుల్లో వచ్చాయి. కాగా, రాజేశ్ మీనా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

– కలంజ్యోతి, నిర్మల్

# న్యూఇయర్ విషెస్ పేరుతో వచ్చే లింకులతో జాగ్రత్త




**కలంజ్యోతి, హైదరాబాద్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రజలకు పోలీస్ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. న్యూ ఇయర్ పేరుతో వచ్చే లింక్స్‌ను క్లిక్ చేయొద్దని.. జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేసింది. అవగాహన లేకుండా లింక్స్‌ను క్లిక్ చేస్తే మోసపోవడం ఖాయమని హెచ్చరించింది. తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజుల పట్ల తప్పకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఎవరిని బలి చేద్దామా? అని సైబర్ నేరగాళ్లు రెడీగా ఉంటారని.. వారి ఉచ్చులో పడొద్దని పోలీస్ శాఖ హెచ్చరించింది.




# మీకోసం జైల్లో న్యూఇయర్ సెలబ్రేషన్స్ రెడీ

## తెలంగాణ పోలీస్ వినూత్న హెచ్చరిక

**కలంజ్యోతి, హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో కొంత మంది మద్యం సేవించి వాహనాలు నడపడం, న్యూసెన్స్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం చేస్తుంటారు. అలాంటి వారికి కోసం తెలంగాణ పోలీస్ ఎక్స్ వేదికగా వినూత్న హెచ్చరికలు పోస్ట్ చేసింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పోలీసులు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించండని సూచించారు. ఇతరులను ఇబ్బంది పెట్టినా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినా, డ్రగ్స్ వాడినా జైలుపాలవ్వక తప్పదని హెచ్చరించారు. నిబంధనలను పాటించకపోతే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. 'మీ కోసం జైల్లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ రెడీ, ప్రత్యేక ఆహ్వానితులు.. తాగి వాహనం నడిపేవాళ్లు, రోడ్లపై స్టంట్లు, అల్లరి చేసేవాళ్లు, ముఖ్య అతిథులు డ్రగ్స్ సేవించే వ్యక్తులు, మీ కోసం తెలంగాణ పోలీసులు బేడీలతో రెడీగా ఉన్నారు. సహాయం కోసం డయల్ 100 ను సంప్రదించండి' అంటూ వినూత్న తీరులో పోస్ట్ చేశారు.

# వేల గొంతులు.. లక్ష డప్పులు విజయవంతం చేద్దాం

## మందకృష్ణ మాదిగ

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ముమ్మాటికి ప్రజాస్వామ్యమైనదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. గత 30 సంవత్సరాలుగా మాదిగల ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం ఎడతెరిపి లేకుండా సాగిందన్నారు. నేడు చివరి దశలో ఉండగా అడ్డుకాలేయడం సమంజసం కాదని మండిపడ్డారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నివర్వహించనున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా షాపూర్ నగర్, ఏఐటీయూసీ భవన్లో ప్రముఖ కవి, గాయకులు, ఓయూజేఏసీ ఉద్యమ నేత దరువు అంజన్న ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ముందుకొచ్చిన ప్రతి పార్టీకి మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారు. తాను ఏ పార్టీలో చేరలేదని, భవిష్యత్తులో కూడా చేరబోనని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ తీసుకున్న నిర్ణయాలు



జాతి కోసమే తప్ప వ్యక్తిగతం కాదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అవిడఫిట్ దాఖలు చేసిందని, దాని ద్వారానే ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైందన్నారు. కాంగ్రెస్ లో మాలలకు పలుకుబడి ఎక్కువని, ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి బలమైన ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మీద రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నట్లు కనపడినప్పటికీ ఆయన మీద మాలల ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జాతిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వర్గీకరణ అంతిమ పోరాటానికి డప్పులతోనే సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ మీద జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడానికి 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' మహా ప్రదర్శన

ఈ చారిత్రక కార్యక్రమంలో కళాకారులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. సమావేశంలో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, దండోరా ఇంచార్జి జాతీయ అధ్యక్షుడు ఎన్ వై అశోక్ మాదిగ , పాటమ్మ రాంబాబు,సిపిఐ ఉమా మహేష్, బీసీ ఉద్యమ నేత,బత్తుల సిద్దేశర్లు, కవి భైరగి మోహన్, వెంకటాచారి, భాస్కర్ చారీ,ముత్యపగా మల్లేష్, దుడ్డు రాహుల్, సాయిరాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 నుంచి నిర్మల్ ఉత్సవాలు

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ ఘనతను చాటేలా ఈ నెల 6 నుంచి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'నిర్మల్ ఉత్సవాలు' పేరిట జనవరి 6 నుంచి 8 వ తేదీ వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందన్నారు. సాయంత్రం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అధికారులకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నిర్మల్ ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ చరిత్ర తెలిసేలా వివిధ శాఖల నుంచి స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు, వ్యవసాయ, కొయ్య బొమ్మలు,



పెయింటింగ్స్, హస్త కళలు, పుస్తకాలు, దుస్తులు, తినుబండారాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంపై హోర్డింగ్ లు, కరపత్రాల ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసక్తి కలిగిన ప్రజలు ఎవరైనా తమ ఉత్పత్తుల స్టాళ్లను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయాలనుకుంటే ఈ వెబ్ సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. https://docs.google.com/forms/d/1h5XUPVatFSTOHi0_ZjzkFWMRMZIynqxPQ_wXk8rcQog/edit వివరాల కోసం 9849913071లో సంప్రదించాలన్నారు. సమావేశంలో ప్రణాళిక అధికారి జీవరత్నం, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ పి.రామారావు, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఎంహెచ్ఓ రాజేందర్, డీఎస్ఓ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, మెప్మా పీడీ సుభాష్, తహసీల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవరోధాలను అధిగమించాం

## ప్రధాని నరేంద్రమోదీ

**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :** 2024లోని కీలక మైలు రాళ్లను దాటామని, అనేక అవరోధాలను అధిగమించామని, రాబోయే సంవత్సరం మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ భారత్ ను ప్రపంచ దేశాల్లో ప్రత్యేక స్థానంలో నిలబెట్టుకుందామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మంగళవారం 2024 ముగింపు రోజున సామాజిక మాధ్యమం వేదుకగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో వికసిత్ భారత్ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

కలంజ్యోతి
బుధవారం 01.01.2025
Cinema




# ఇండస్ట్రీలో 8 ఏళ్లు పూర్తి

నేషనల్ క్రష్ రష్మిక మందన్న రీసెంట్‌గా 'పుష్ప-2'తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకుంది. 'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఎనిమిదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రష్మిక ఫ్యాన్స్ క్లబ్ నుంచి హీరోయిన్ జర్నీకి సంబంధించి ఓ ఎమోషనల్ వీడియో వైరల్ అవుతుంది. ఆ వీడియోపై ఈ ఎర్రచందనం బ్యూటీ స్పందిస్తూ ఎమోషనల్ ఇమోజీలు షేర్ చేసింది. కాగా.. 2016లో 'కిరిక్ పార్టీ' అనే కన్నడ చిత్రంతో సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక.. ఇప్పటి వరకు నాలుగు భాషల్లో నటించి మెప్పించింది. ఇక 'గీతా గోవిందం' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన ఈ బ్యూటీ.. 'పుష్ప'తో పాన్ ఇండియా హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుని ప్రజెంట్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోతుంది.

